## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మీర్‌పేట: విద్యుత్ తీగల కింద చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లెనిన్‌నగర్ ఏఈ ఎస్.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ తిరుమలనగర్ ఫీడర్ పరిధిలోని రామిడి హిల్స్, సీకేవైఆర్‌కాలనీ, ఆర్ఎస్ఆర్‌కాలనీ, ఎస్‌వైఆర్‌కాలనీ, వినాయకహిల్స్ ఫేజ్–1, 2, 3, తిరుమలనగర్‌లలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు. 11కేవీ శ్రీశ్రీ హోమ్స్ ఫీడర్ పరిధిలోని మధురానగర్, ఇందిరాహిల్స్, శ్రీహిల్స్, శ్రీశ్రీహోమ్స్, న్యూ తిరుమలనగర్, టెలికాంకాలనీ, బృందావన్‌కాలనీ, వినాయకహిల్స్ ఫేజ్–2, 3, తిరుమలనగర్‌లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ ఫర్హత్‌అలీ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ బ్యాంక్‌కాలనీ, గంగా హాస్పిటల్, ఆలిండియా రేడియోస్టేషన్, స్వాతిరెసిడెన్సీ, మమతానగర్, తారామతిపేట, హరిపురికాలనీ, సౌత్‌ఎండ్‌పార్కు ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. 11కేవీ చైతన్యపురి, యాదవనగర్, ఆర్‌కేపురం, సిరికాలనీ, ఇందుఅరణ్య, వాంబేకాలనీ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు.

### సంపూర్ణ పారిశుద్ధ్యానికి కృషి

మున్సిపల్ కమిషనర్ వాణి



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వాణి, అధికారులు

తుక్కుగూడ: మున్సిపాలిటీలో సంపూర్ణ పారిశుద్ధ్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఏ.వాణి సూచించారు. సోమవారం పుర పరిధిలోని రావిర్యాలలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15వ రోజు మంఖాల్‌లో పరిసరాల–పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 9వ వార్డులో వీధి కుక్కలను గుర్తించి, బ్లూ క్రాస్ సొసైటీకి అప్పగించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ మల్లేశ్, వార్డు అధికారులు పుర సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ బస్సుల తనిఖీ



గాంధీనగర్ వద్ద స్కూల్ బస్‌లను ఆపి తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

బడంగ్‌పేట్: సపాఠశాలలు ప్రారంభం కావడంతో సోమవారం నుంచి పూర్తిస్థాయిలో స్కూల్ బస్‌లు రోడ్డెక్కడంతో ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ బస్టాప్ వద్ద ఉదయాన్నే అధికారులు విచ్చేసి స్కూల్ బస్‌లలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో పాటు డ్రైవర్ల లైసెన్సులు కూడా తనిఖీ చేశారు.

### ఇద్దరు కూతుళ్లతో తల్లి అదృశ్యం

హయత్‌నగర్: ఇద్దరు కూతుళ్లతో ఓ గృహిణి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పెద్ద అంబర్‌పేట్ సాయినగర్ కాలనీలో నివాసముండే తుమ్మలపల్లి రవిందర్‌రెడ్డి లారీ డ్రైవర్. భార్య మానస కూతుళ్లు సుబ్రత(18), తేజస్వీ(16) ఉన్నారు. నెల రోజుల క్రితం రవిందర్‌రెడ్డి పనిమీద సూర్యాపేట్ జిల్లా తిరుమలగిరికి వెళ్లాడు. 10 రోజుల తర్వాత ఇంటికి ఫోన్ చేసిన ఆయన వేసవి సెలవులు కావడంతో పిల్లలను తీసుకుని సొంత గ్రామం నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం రేవల్లికి వెళ్లాలని భార్యకు చెప్పగా ఆమె నిరాకరించింది. ఈ నెల 11న తాను ఇంటికి వస్తున్నానని ఫోన్‌చేసి చెప్పాడు. అదే రోజు మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా తాళం వేసి ఉంది. ఇంటి యజమానితో ఆరా తీయగా బట్టలు సర్దుకుని వెళ్ళిపోయారని చెప్పడంతో రవీందర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

### ప్రజావాణిలో ఏడు ఫిర్యాదులు

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లు, జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఏడు ఫిర్యాదులు వచ్చాయి. కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్‌ప్లానింగ్‌పై–2, విద్యుత్ దీపాలపై–1, ఉప్పల్ సర్కిల్ పరిధిలోని టౌన్‌ప్లానింగ్‌పై–2, హయత్‌నగర్ సర్కిల్‌లో యూసీడీపై–2, ఎల్‌బీనగర్, సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం, ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయంలో ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని అధికారులు పేర్కొన్నారు.

# ‘స్థానిక’ సందడి




మండల పరిషత్ కార్యాలయం

**ప్రాదేశిక ఎన్నికలకు రంగం సిద్ధం**

- పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి
- సత్తాచాటేందుకు సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు

మహేశ్వరం: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. ఓటరు జాబితా, మ్యాపింగ్, వార్డుల వారీగా నివేదిక సమర్పించాలని ఎంపీడీఓలకు ఆదేశాలు అందాయి. దీంతో ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే ఉద్యోగుల వివరాలను రూపొందిస్తున్నారు. 2025 జనవరి 5న ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ఆధారంగా.. తాజా మార్పులు చేపట్టనున్నారు. మండల స్థాయిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీల స్థానాల వివరాలను ఆధునీకరిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేస్తున్నారు. మహేశ్వరం మండలంలో 30 గ్రామ పంచాయతీలు, 13 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ..**

ఈ నెలఖరులోగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండడంతో ఆశావహుల్లో రిజర్వేషన్ ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన నాయకులు పోటీకి రెడీ అవుతున్నారు. ఎన్నికల్లో అనుసరించిన విధానాన్నే పాటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లును ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. మరిన్ని బిల్లులను త్వరలో విడుదల చేసి, ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తోంది.

**గత ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా**

మండలంలో గత ఎంపీటీసీ ఎన్నికల్లో 8ఎంపీటీసీ స్థానాలు బీఆర్ఎస్ గెలుపొంది ఎంపీపీ, వైస్ ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకుంది. బీజేపీ 5 స్థానాలను గెలుపొంది ప్రతిపక్ష హోదాలో కొనసాగింది. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. ఈసారి మూడు ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోరు సాగనుంది. ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, కాంగ్రెస్ తరపున మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బీజేపీ నుంచి అందెల శ్రీరాములు యాదవ్ ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరించనున్నారు. ముగ్గురు నేతలూ తమ పార్టీ సత్తా చాటుతామని ధీమా వ్యక్తంచేస్తున్నారు.



మండల పరిషత్ కార్యాలయంలో నోటిఫికేషన్ విడుదల చేస్తున్న అధికారులు (ఫైల్)

**75 పోలింగ్ కేంద్రాలు..**



మండలంలో నాగారం, గొల్లూరు, మీర్‌పేట్, మాణిక్యమ్మగూడ, కల్వకోల్, దుబ్బచర్ల, కోళ్లపడకల్, మన్సాన్‌పల్లి, మహేశ్వరం– 1, మహేశ్వరం– 2, మహేశ్వరం– 3, సిరిగిరిపురం, తుమ్మలూరు ఎంపీటీసీ స్థానాలున్నాయి. వీటి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయింది. 75 పోలింగ్ కేంద్రాలను గుర్తించాం. కలెక్టర్ ఆదేశాలు రాగానే తదుపరి ప్రక్రియ ప్రారంభిస్తాం.

– శైలజ, ఎంపీడీఓ, మహేశ్వరం

# అడ్మిషన్ల కోసం..సర్కారు బడుల్లో క్యూ



బడంగ్‌పేటలోని హైస్కూల్‌లో పిల్లలను చేర్పేందుకు క్యూ కట్టిన తల్లిదండ్రులు

బడంగ్‌పేట్: ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ స్కూళ్లలో అడ్మిషన్ల కోసం క్యూలు కట్టడం చూశాం. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో క్యూలు కట్టడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. బడంగ్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తమ పిల్లలను చేర్పేందుకు తల్లిదండ్రులు క్యూ కట్టారు. ప్రైవేట్ స్కూళ్ల నిలువు దోపిడీని తట్టుకోలేక ప్రభుత్వ స్కూళ్లకు పరుగులు పెడుతున్నారు. పుస్తకాల పేరుతో రూ.10 వేల నుంచి 14 వేరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. యూనిఫామ్స్, షూ, బెల్టులు కాకుండానే రూ.40 వేల నుంచి 60 వేలకు పైగానే ఏడాది ఫీజులు వసూలు చేస్తుండటంతో ఇంట్లో ముగ్గురు ఉన్న తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు నోటుబుక్స్, యూనిఫామ్స్ ఇచ్చి మధ్యాహ్న భోజనం అందిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలే మా కళ్లకు గుడిలా కనిపిస్తున్నాయని కొందరూ తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చదివించేందుకు తల్లిదండ్రులు క్యూలు కడుతున్నారని ప్రధానోపాధ్యాయుడు రాములు తెలిపారు. బడంగ్‌పేట్ జడ్పీహెచ్‌హెచ్‌లో ఇంగ్లిష్ మీడియంలో అడ్మిషన్లు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ప్రైవేట్‌లో చేర్పించి అప్పుల పాలు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని హెచ్ఎం కోరారు.

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి



తడి, పొడి చెత్తను వేరుచేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ సరస్వతి

**కమిషనర్ సరస్వతి**

బడంగ్‌పేట్: స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకొని మహిళలు స్వయం శక్తితో ఎదగాలని కమిషనర్ పి.సరస్వతి సూచించారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం 16వ రోజు మున్సిపల్ పరిధి 21వ డివిజన్‌లోని డ్వాక్రా భవనంలో పొదుపు సంఘాలకు సమావేశం నిర్వహించి మహిళలకు స్వయం సంమృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసక్తి గలవారు విధి విక్రేతలు గ్రూపులుగా ఏర్పడితే తప్పకుండా ప్రభుత్వం తరపున వారికి పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మీ ఇంటి ముందుకు వస్తున్న స్వచ్ఛ ఆటోల్లో వేయాలని కోరారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా అందరం కలిసి నిర్మించుకుందామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ శ్యామ్‌సుందర్, డీఈఈ వెంకన్న, ఆర్ఓ వేణుగోపాల్‌రెడ్డి, మేనేజర్ నాగేశ్వర్‌రావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, టీఎంసీ శంకర్, ఈఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, మహిళా గ్రూపు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో సామూహిక అక్షరాభ్యాసం



చిన్నారులతో అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు

బడంగ్‌పేట్: మున్సిపల్ పరిధిలోని అల్మాస్‌గూడ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అమ్మమాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 34 మంది చిన్నారులకు అక్షరాభ్యాసంచేయించారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్(పోషణ్ వాటిక) ఏర్పాటు చేశామన్నారు. పిల్లలకు ఆరోగ్య లక్ష్మి పేరుతో న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నామన్నారు. తల్లితండ్రులకు ఫ్రీ స్కూల్ విద్య ప్రాధాన్యతను వివరించారు. ఉత్తమ తల్లితండ్రులను గుర్తించి అవార్డులు అందిస్తామన్నారు. చైల్డ్ ఫ్రెండ్లీగా అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో యూకేజీ, ఎల్‌కేజీ, అంటూ వేలకు వేలు పోసి తల్లితండ్రులు అప్పుల పాలు కావొద్దని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మీ చిన్నారులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎం.నిర్మల, బి.సత్యవతి, టి.సురేఖ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రైతువేదికల్లో కొనసాగిన రైతునేస్తం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు

కందుకూరు: రైతు నేస్తంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులతో రైతు వేదికల ద్వారా ప్రారంభించిన వీడియోకాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని మండల పరిధిలోని కందుకూరు, నేదునూరు, బేగంపేట రైతు వేదికల్లో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఆయా రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సీఎం, ఇతర అధికారులు, రైతులు చెప్పిన అంశాలను తిలకించారు. కార్యక్రమంలో కందుకూరు రైతు వేదికలో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఏడీఏ సుధారాణి, ఎండీఓ సరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, ఏఓ సతీష్, ఏఈఓ రాజు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, డైరెక్టర్లు పాండురంగారెడ్డి, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు. కాగా నేదునూరు రైతు వేదికలో ఏఓ లావణ్య, బేగంపేట రైతు వేదికలో తహసీల్దార్ గోపాల్ ఆధ్వర్యంలో రైతులు పాల్గొన్నారు.

# కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి

**కార్పొరేటర్ శ్రీవాణి**

హుడాకాంప్లెక్స్: కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు. పౌర సమస్యలపై ప్రత్యక్షంగా సమీక్షించేందుకు జీహెచ్‌ఎంసీ, జలమండలి శాఖల అధికారులతో కలిసి ఆమె సోమవారం అంబేడ్కర్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ.. స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న పారిశుధ్య, డ్రైనేజీ, నీటి సరఫరా, రోడ్లు వంటి ప్రధాన సమస్యలపై చర్చించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో ముఖ్యంగా వరదనీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. వీధుల్లో చెత్తను వేయొద్దని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ డీఈ చందన, వర్క్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య, ఏఈ విజయ్, జలమండలి మేనేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు.



అంబేడ్కర్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

# వరదనీటి కాలువ పనుల్లో వేగం పెంచాలి

హస్తినాపురం: డివిజన్ పరిధిలో కొనసాగుతున్న వరదనీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. డివిజన్ పరిధి వందనపురికాలనీ నుంచి కేకే గార్డెన్స్ మీదుగా బైరామల్‌గూడ చెరువు వరకు కొనసాగుతున్న వరదనీటి కాలువ పనులను సోమవారం ఆమె స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ అధికారి ఏఈ రోహిణి, చీఫ్ ఇంజినీర్ కోటేశ్వరరావులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల్లో స్థానికులు భాగస్వాములవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ అనురాధ, ఇంజినీరింగ్ అధికారులు కార్తిక్, మల్లికార్జున్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ‘కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయి’



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్‌బీనగర్: డివిజన్‌లో జరిగే అభివృద్ధి పనులు ఓ పండుగలా జరగాలి.. కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేసి దొంగచాటుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం నీకే చెల్లిందని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిపై మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం పార్టీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో కార్పొరేటర్‌కు సమాచారం అందించి ఆహ్వానించిన కూడా హాజరవ్వకుండా రాజకీయం చేసి ప్రొటోకాల్‌పై రాద్ధాంతం చేశాడని, నేడు ఎమ్మెల్యే, ఎంపీలకు సమాచారం ఇవ్వకుండనే ప్రొటోకాల్‌ను విస్మరించి టెంకాయలు కొట్టి అభివృద్ధి పనులు ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటయ్యాయని, కాంగ్రెస్ నేత మధుయాష్కీగౌడ్ ఆదేశాలతో బీజేపీ కార్పొరేటర్లు పనిచేస్తున్నారని ఆరోపించారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

కడ్తాల్: మండల పరిధిలోని గడ్డమీదితండా గ్రామ పంచాయతీకి చెందిన జరుపుల దేవానాయక్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని సోమవారం పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ తదితరులు ఉన్నారు.

# దొంగల ముఠా రిమాండ్

హస్తినాపురం: దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు దొంగలను రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం..నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామం రామ్‌నాయక్ తండాకు చెందిన మండ్ల శివ(32) కర్మన్‌ఘాట్‌లోని కాకతీయ స్కూల్ దగ్గర ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటూ లేబర్‌గా పనిచేస్తున్నాడు. సైదాబాద్‌కు చెందిన ఉదావత్ బాషా(33) డెకరేషన్ పనిచేస్తున్నాడు. సైదాబాద్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి కాలనీకి చెందిన గోగుల విజయ్ (28) ప్రైవేటు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ముగ్గురు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ నెల 9న రాత్రి గంప అనురాధ ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శివ, ఉదావత్ బాషా, గోగుల విజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 14 తులాల బంగారం, 24 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మీర్‌పేట: విద్యుత్ తీగల కింద చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లెనిన్‌నగర్ ఏఈ ఎన్.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ తిరుమలనగర్ ఫీడర్ పరిధిలోని రామిడి హిల్స్, సీకేవైఆర్‌కాలనీ, ఆర్ఎస్ఆర్‌కాలనీ, ఎస్‌వైఆర్‌కాలనీ, వినాయకహిల్స్ ఫేజ్–1, 2, 3, తిరుమలనగర్‌లలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు. 11కేవీ శ్రీశ్రీ హోమ్స్ ఫీడర్ పరిధిలోని మధురానగర్, ఇందిరాహిల్స్, శ్రీహిల్స్, శ్రీశ్రీహోమ్స్, న్యూ తిరుమలనగర్, టెలికాంకాలనీ, బృందావన్‌కాలనీ, వినాయకహిల్స్ ఫేజ్–2, 3, తిరుమలనగర్‌లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ ఫర్హత్‌అలీ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ బ్యాంక్‌కాలనీ, గంగా హాస్పిటల్, ఆలిండియా రేడియోస్టేషన్, స్వాతిరెసిడెన్సీ, మమతానగర్, తారామతిపేట, హరిపురికాలనీ, సౌత్‌ఎండ్‌పార్కు ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. 11కేవీ చైతన్యపురి, యాదవనగర్, ఆర్‌కేపురం, సిరికాలనీ, ఇందుఅరణ్య, వాంబేకాలనీ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు.

### సంపూర్ణ పారిశుద్ధ్యానికి కృషి

మున్సిపల్ కమిషనర్ వాణి



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వాణి, అధికారులు

తుక్కుగూడ: మున్సిపాలిటీలో సంపూర్ణ పారిశుద్ధ్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఏ.వాణి సూచించారు. సోమవారం పుర పరిధిలోని రావిర్యాలలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15వ రోజు మంఖాల్‌లో పరిసరాల–పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 9వ వార్డులో వీధి కుక్కలను గుర్తించి, బ్లూ క్రాస్ సొసైటీకి అప్పగించారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లేశ్, వార్డు అధికారులు పుర సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ బస్సుల తనిఖీ



గాంధీనగర్ వద్ద స్కూల్ బస్‌లను ఆపి తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

బడంగ్‌పేట్: సపాఠశాలలు ప్రారంభం కావడంతో సోమవారం నుంచి పూర్తిస్థాయిలో స్కూల్ బస్‌లు రోడ్డెక్కడంతో ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ బస్టాప్ వద్ద ఉదయాన్నే అధికారులు విచ్చేసి స్కూల్ బస్‌లలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో పాటు డ్రైవర్ల లైసెన్సులు కూడా తనిఖీ చేశారు.

### ఇద్దరు కూతుళ్లతో తల్లి అదృశ్యం

హయత్‌నగర్: ఇద్దరు కూతుళ్లతో ఓ గృహిణి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పెద్ద అంబర్‌పేట్ సాయినగర్ కాలనీలో నివాసముండే తుమ్మలపల్లి రవిందర్‌రెడ్డి లారీ డ్రైవర్. భార్య మానస కూతుళ్లు సుశ్రుత(18), తేజస్వీ(16) ఉన్నారు. నెల రోజుల క్రితం రవిందర్‌రెడ్డి పనిమీద సూర్యాపేట్ జిల్లా తిరుమలగిరికి వెళ్లాడు. 10 రోజుల తర్వాత ఇంటికి ఫోన్ చేసిన ఆయన వేసవి సెలవులు కావడంతో పిల్లలను తీసుకుని సొంత గ్రామం నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం రేవల్లికి వెళ్లాలని భార్యకు చెప్పగా ఆమె నిరాకరించింది. ఈ నెల 11న తాను ఇంటికి వస్తున్నానని ఫోన్‌చేసి చెప్పాడు. అదే రోజు మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా తాళం వేసి ఉంది. ఇంటి యజమానితో ఆరా తీయగా బట్టలు సర్దుకుని వెళ్ళిపోయారని చెప్పడంతో రవీందర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

### ప్రజావాణిలో ఏడు ఫిర్యాదులు

ఎల్బీనగర్: ఎల్బీనగర్ జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లు, జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఏడు ఫిర్యాదులు వచ్చాయి. కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్‌ప్లానింగ్‌పై–2, విద్యుత్ దీపాలపై–1, ఉప్పల్ సర్కిల్ పరిధిలోని టౌన్‌ప్లానింగ్‌పై–2, హయత్‌నగర్ సర్కిల్‌లో యూసీడీపై–2, ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం, ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని అధికారులు పేర్కొన్నారు.

# ‘స్థానిక’ సందడి




మండల పరిషత్ కార్యాలయం

**ప్రాదేశిక ఎన్నికలకు రంగం సిద్ధం**
- పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి
- సత్తాచాటేందుకు సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు

మహేశ్వరం: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. ఓటరు జాబితా, మ్యాపింగ్, వార్డుల వారీగా నివేదిక సమర్పించాలని ఎంపీడీఓలకు ఆదేశాలు అందాయి. దీంతో ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే ఉద్యోగుల వివరాలను రూపొందిస్తున్నారు. 2025 జనవరి 5న ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ఆధారంగా.. తాజా మార్పులు చేపట్టనున్నారు. మండల స్థాయిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీల స్థానాల వివరాలను ఆధునీకరిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేస్తున్నారు. మహేశ్వరం మండలంలో 30 గ్రామ పంచాయతీలు, 13 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ..**

ఈ నెలఖరులోగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండడంతో ఆశావహుల్లో రిజర్వేషన్ ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన నాయకులు పోటీకి రెడీ అవుతున్నారు. ఎన్నికల్లో అనుసరించిన విధానాన్నే పాటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లును ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. మరిన్ని బిల్లులను త్వరలో విడుదల చేసి, ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తోంది.

**గత ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా**

మండలంలో గత ఎంపీటీసీ ఎన్నికల్లో 8ఎంపీటీసీ స్థానాలు బీఆర్ఎస్ గెలుపొంది ఎంపీపీ, వైస్ ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకుంది. బీజేపీ 5 స్థానాలను గెలుపొంది ప్రతిపక్ష హోదాలో కొనసాగింది. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. ఈసారి మూడు ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోరు సాగనుంది. ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, కాంగ్రెస్ తరఫున మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బీజేపీ నుంచి అందెల శ్రీరాములు యాదవ్ ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరించనున్నారు. ముగ్గురు నేతలూ తమ పార్టీ సత్తా చాటుతామని ధీమా వ్యక్తంచేస్తున్నారు.



మండల పరిషత్ కార్యాలయంలో నోటిఫికేషన్ విడుదల చేస్తున్న అధికారులు (ఫైల్)

**75 పోలింగ్ కేంద్రాలు..**



మండలంలో నాగారం, గొల్లూరు, మీర్‌పేట్, మాణిక్యమ్మగూడ, కల్వకోల్, దుబ్బచర్ల, కోళ్లపడకల్, మన్సాన్‌పల్లి, మహేశ్వరం– 1, మహేశ్వరం– 2, మహేశ్వరం– 3, సిరిగిరిపురం, తుమ్మలూరు ఎంపీటీసీ స్థానాలున్నాయి. వీటి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయింది. 75 పోలింగ్ కేంద్రాలను గుర్తించాం. కలెక్టర్ ఆదేశాలు రాగానే తదుపరి ప్రక్రియ ప్రారంభిస్తాం.

– శైలజ, ఎంపీడీఓ, మహేశ్వరం

# అడ్మిషన్ల కోసం..సర్కారు బడుల్లో క్యూ



బడంగ్‌పేటలోని హైస్కూల్‌లో పిల్లలను చేర్పేందుకు క్యూ కట్టిన తల్లిదండ్రులు

బడంగ్‌పేట్: ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ స్కూళ్లలో అడ్మిషన్ల కోసం క్యూలు కట్టడం చూశాం. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో క్యూలు కట్టడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. బడంగ్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తమ పిల్లలను చేర్పేందుకు తల్లిదండ్రులు క్యూ కట్టారు. ప్రైవేట్ స్కూళ్ల నిలువు దోపిడీని తట్టుకోలేక ప్రభుత్వ స్కూళ్లకు పరుగులు పెడుతున్నారు. పుస్తకాల పేరుతో రూ.10 వేల నుంచి 14 వేలకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. యూనిఫామ్స్, షూ, బెల్టులు కాకుండానే రూ.40 వేల నుంచి 60 వేలకు పైగానే ఏడాది ఫీజులు వసూలు చేస్తుండటంతో ఇంట్లో ముగ్గురు ఉన్న తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు నోటుబుక్స్, యూనిఫామ్స్ ఇచ్చి మధ్యాహ్న భోజనం అందిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలే మా కళ్లకు గుడిలా కనిపిస్తున్నాయని కొందరూ తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చదివించేందుకు తల్లిదండ్రులు క్యూలు కడుతున్నారని ప్రధానోపాధ్యాయుడు రాములు తెలిపారు. బడంగ్‌పేట్ జడ్పీహెచ్‌హెచ్‌లో ఇంగ్లిష్ మీడియంలో అడ్మిషన్లు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ప్రైవేట్‌లో చేర్పించి అప్పుల పాలు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని హెచ్‌ఎం కోరారు.

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి



తడి, పొడి చెత్తను వేరుచేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ సరస్వతి

**కమిషనర్ సరస్వతి**

బడంగ్‌పేట్: స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకొని మహిళలు స్వయం శక్తితో ఎదగాలని కమిషనర్ పి.సరస్వతి సూచించారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం 16వ రోజు మున్సిపల్ పరిధి 21వ డివిజన్‌లోని డ్వాక్రా భవనంలో పొదుపు సంఘాలకు సమావేశం నిర్వహించి మహిళలకు స్వయం సంవృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసక్తి గలవారు విధి విక్రేతలు గ్రూపులుగా ఏర్పడితే తప్పకుండా ప్రభుత్వం తరఫున వారికి పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మీ ఇంటి ముందుకు వస్తున్న స్వచ్ఛ ఆటోల్లో వేయాలని కోరారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా అందరం కలిసి నిర్మించుకుందామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ శ్యామ్‌సుందర్, డీఈఈ వెంకన్న, ఆర్ఓ వేణుగోపాల్‌రెడ్డి, మేనేజర్ నాగేశ్వర్‌రావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, టీఎంసీ శంకర్, ఈఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, మహిళా గ్రూపు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో సామూహిక అక్షరాభ్యాసం



చిన్నారులతో అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు

బడంగ్‌పేట్: మున్సిపల్ పరిధిలోని అల్మాస్‌గూడ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 34 మంది చిన్నారులకు అక్షరాభ్యాసంచేయించారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్(పోషణ్ వాటిక) ఏర్పాటు చేశామన్నారు. పిల్లలకు ఆరోగ్య లక్ష్మి పేరుతో న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నామన్నారు. తల్లితండ్రులకు ప్రీ స్కూల్ విద్య ప్రాధాన్యతను వివరించారు. ఉత్తమ తల్లితండ్రులను గుర్తించి అవార్డులు అందిస్తామన్నారు. చైల్డ్ ఫ్రెండ్లీగా అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో యూకేజీ, ఎల్‌కేజీ, అంటూ వేలకు వేలు పోసి తల్లితండ్రులు అప్పుల పాలు కావొద్దని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మీ చిన్నారులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎం.నిర్మల, బి.సత్యవతి, టి.సురేఖ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రైతువేదికల్లో కొనసాగిన రైతునేస్తం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు

కందుకూరు: రైతు నేస్తంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులతో రైతు వేదికల ద్వారా ప్రారంభించిన వీడియోకాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని మండల పరిధిలోని కందుకూరు, నేదునూరు, బేగంపేట రైతు వేదికల్లో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఆయా రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సీఎం, ఇతర అధికారులు, రైతులు చెప్పిన అంశాలను తిలకించారు. కార్యక్రమంలో కందుకూరు రైతు వేదికలో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఏడీఏ సుధారాణి, ఎండీఓ సరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, ఏఓ సతీష్, ఏఈఓ రాజు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, డైరెక్టర్లు పాండురంగారెడ్డి, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు. కాగా నేదునూరు రైతు వేదికలో ఏఓ లావణ్య, బేగంపేట రైతు వేదికలో తహసీల్దార్ గోపాల్ ఆధ్వర్యంలో రైతులు పాల్గొన్నారు.

# కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి

**కార్పొరేటర్ శ్రీవాణి**

హుడాకాంప్లెక్స్: కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు. పౌర సమస్యలపై ప్రత్యక్షంగా సమీక్షించేందుకు జీహెచ్‌ఎంసీ, జలమండలి శాఖల అధికారులతో కలిసి ఆమె సోమవారం అంబేడ్కర్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ.. స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య, డ్రైనేజీ, నీటి సరఫరా, రోడ్లు వంటి ప్రధాన సమస్యలపై చర్చించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో మురుగు వరదనీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. వీధుల్లో చెత్తను వేయొద్దని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ డీఈ చందన, వర్క్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య, ఏఈ విజయ్, జలమండలి మేనేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు.



అంబేడ్కర్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

# వరదనీటి కాలువ పనుల్లో వేగం పెంచాలి

హస్తినాపురం: డివిజన్ పరిధిలో కొనసాగుతున్న వరదనీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. డివిజన్ పరిధి వందనపురికాలనీ నుంచి కేకే గార్డెన్స్ మీదుగా బైరామల్‌గూడ చెరువు వరకు కొనసాగుతున్న వరదనీటి కాలువ పనులను సోమవారం ఆమె స్టాటజిక్ నాలా డెవలప్‌మెంట్ అధికారి ఏఈ రోహిణి, చీఫ్ ఇంజినీర్ కోటేశ్వరరావులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల్లో స్థానికులు భాగస్వాములవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ అనురాధ, ఇంజినీరింగ్ అధికారులు కార్తిక్, మల్లికార్జున్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ‘కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయి’



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్బీనగర్: డివిజన్‌లో జరిగే అభివృద్ధి పనులు ఓ పండుగలా జరగాలి.. కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేసి దొంగచాటుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం నీకే చెల్లిందని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిపై మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం పార్టీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో కార్పొరేటర్‌కు సమాచారం అందించి ఆహ్వానించిన కూడా హాజరవ్వకుండా రాజకీయం చేసి ప్రొటోకాల్‌పై రాద్ధాంతం చేశాడని, నేడు ఎమ్మెల్యే, ఎంపీలకు సమాచారం ఇవ్వకుండనే ప్రొటోకాల్‌ను విస్మరించి టెంకాయలు కొట్టి అభివృద్ధి పనులు ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటయ్యాయని, కాంగ్రెస్ నేత మధుయాష్కీగౌడ్ ఆదేశాలతో బీజేపీ కార్పొరేటర్లు పనిచేస్తున్నారని ఆరోపించారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

కడ్తాల్: మండల పరిధిలోని గడ్డమీదితండా గ్రామ పంచాయతీకి చెందిన జరుపుల దేవానాయక్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని సోమవారం పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ తదితరులు ఉన్నారు.

# దొంగల ముఠా రిమాండ్

హస్తినాపురం: దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు దొంగలను రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం..నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామం రామ్‌నాయక్ తండాకు చెందిన మండ్ల శివ(32) కర్మన్‌ఘాట్‌లోని కాకతీయ స్కూల్ దగ్గర ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటూ లేబర్‌గా పనిచేస్తున్నాడు. సైదాబాద్‌కు చెందిన ఉదావత్ బాషా(33) డెకరేషన్ పనిచేస్తున్నాడు. సైదాబాద్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి కాలనీకి చెందిన గోగుల విజయ్ (28) ప్రైవేటు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ముగ్గురు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ నెల 9న రాత్రి గంప అనురాధ ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శివ, ఉదావత్ బాషా, గోగుల విజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 14 తులాల బంగారం, 24 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.